

హైదరాబాద్ వార్త

ఆ స్థలం ప్రజా అవసరాలకే

-ప్రైవేట్ వ్యక్తులు విక్రయించడానికి లేదు : ఎమ్మార్వో రాజేష్

-త్వరలో జిహెచ్ఎంసి, హైడ్రా స్థలాన్ని స్వాధీనం..

-పేట్ బషీరాబాద్‌లో కోట్ల విలువైన స్థలంపై కబ్జా యత్నం

-అధికారుల చర్యలకు ముందే హెచ్చరిక బోర్డు మాయం



ఉడ్ కాలనీలోని అమెనిటీస్ స్థలం

పేట్ బషీరాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని పేట్ బషీరాబాద్ విలేజ్‌లో కోట్ల రూపాయల విలువైన సర్వే నంబర్ 25/1లో గల అమెనిటీస్ స్థలం ప్రజా అవసరాల స్థలం కబ్జా వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. కబ్జా ప్రయత్నాలపై వరుస కథనాలు వెలువడటంతో అధికారులు స్పందించారు. ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని పరిరక్షి ంచాలని కోరుతూ కుత్బుల్లాపూర్ తహశీల్దార్ మున్సిపల్ కమిషనర్, హైడ్రా కమిషనర్లకు అధికారికంగా లేఖ రాశారు. ఇదే సమయంలో అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును కబ్జాదారులు రాత్రికి రాత్రే తొలగించడంతో స్థానికంగా తీవ్ర కలకలం నెలకొంది.

2 వేల గజాల కామన్ అమెనిటీస్ స్థలంపై కన్ను..

పేట్ బషీరాబాద్ గ్రామంలోని సర్వే నంబర్ 25/1లో ఉన్న లేఅవుట్‌లో కాలనీ వాసుల ఉమ్మడి అవసరాల కోసం కేటాయించిన సుమా రు 2,000 గజాల స్థలంపై కొందరు కబ్జాదా రులు కన్నేసినట్లు అధికారులు గుర్తించారు. మండల గిర్దావర్ నివేదికతో పాటు లేఅవుట్ బ్రోచర్‌ను పరిశీలించిన తహశీల్దార్ ఈ నెల 14న ఉన్నతాధికారులకు లేఖ రాసి పరిస్థి తిని వివరించారు.

అక్రమ రిజిస్ట్రేషన్లపై అధికారుల దృష్టి

ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు వ్యక్తులు మూడో వ్యక్తుల పేర్లతో అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు తహశీల్దార్ తన లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. అంతేకాకుండా స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకునేందుకు బోరు తవ్వకాలు, ఇతర అనధికారిక పనులు చేపట్టి నట్లు అధికారులు గుర్తించారు. ఈ చర్యల వల్ల కాలనీ వాసుల ఉమ్మడి ప్రయోజనాలకు విఘా తం కలిగే అవకాశం ఉందని తహశీల్దార్ స్పష్టం చేశారు.

సంయుక్త తనిఖీ.. హద్దులు నిర్ధారించాలని లేఖ..

స్థలానికి మార్కెట్‌లో అత్యధిక విలువ ఉన్న నేప థ్యంలో మున్సిపల్, హైడ్రా అధికారులు సంయు క్తంగా తనిఖీ చేపట్టి ఆమోదిత లేఅవుట్ ప్లాన్ ప్రకారం హద్దులను నిర్ధారించాలని తహశీల్దార్ కోరారు. స్థలంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, చు ట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ లేఖ ప్రతిని జిల్లా కలెక్టర్‌కు కూడా పంపినట్లు అధికారులు తెలిపారు.

అధికారులు బోర్డు పెడితే.. రాత్రికి రాత్రే మాయం..

స్థానికుల ఫిర్యాదుతో ఆర్ఐ విజయ్ కుమార్ నేతృత్వంలోని రెవెన్యూ సిబ్బంది గతంలో అక్క డ జరుగుతున్న బోరు పనులను నిలిపివేశారు. అనంతరం స్థలంలో ఇది ప్రభుత్వ భూమి.. ప్రవే శం నిషిద్ధం అంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అయితే బోర్డు ఏర్పాటు చేసిన 24 గంటలు గడవకముందే గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే దానిని తొలగించి అక్కడి నుంచి మాయం చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.

క్లబ్‌హౌస్ నిర్మాణంపైనా విచారణకు డిమాండ్..

ఇదే స్థలంలో గతంలో ఎలాంటి అనుమతులు లే కుండా భారీ క్లబ్‌హౌస్ నిర్మించినప్పటికీ సంబం ధిత అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం మిగిలిన స్థలాన్ని కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయని, ఇందుకు సంబంధించి పెద్ద మొత్తం లో ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయన్న అను మానాలు ఉన్నాయని వారు పేర్కొంటున్నారు. క్లబ్‌హౌస్ నిర్మాణానికి సంబంధించిన అనుమతు లు, స్థల వినియోగం, రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

స్థలం రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

తహశీల్దార్ ఉన్నతాధికారులకు లేఖ రాసిన నేప థ్యంలో హైడ్రా, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని రక్షి ంచాలని కుత్బుల్లాపూర్ ప్రాంతవాసులు కోరుతున్నారు. స్థలానికి ఫెన్సిం గ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ హెచ్చరిక బోర్డును పునరుద్ధరించడంతో పాటు, అధికారుల బోర్డును తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజా అవసరాల కోసం కేటాయించిన విలువైన స్థలం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చెరువు బఫర్‌జోన్‌లో నిర్మాణాలు

హైడ్రా ప్రజావాణికి 54 ఫిర్యాదులు



ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, నవంబర్ 16, ప్రభాతవార్త:

చెరువు, నాలాబఫర్ జోన్లలో నిర్మాణాలు చేపడు తున్నారు. అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూ డదని నిబంధనలున్నా పట్టించుకోవడంలేదు. చెరువు బఫర్‌లో మొదలు పెట్టి ఎఫ్‌టీఎల్‌లోకి జరిగి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలా ఇప్ప టికే చాలా చెరువులను అన్యాక్రాంతం చేశారు.. హైడ్రా వచ్చిన తర్వాత ఆగినా.. భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమాలకు ఆస్కారం లేకుండా ఫెన్సింగ్ వేసి చెరువు, బఫర్ హద్దులను నిర్ధారిం చాలని హైడ్రా ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు దారులు కోరారు. ఆఖరుకు వరద కాలువలను కూడా వదలడంలేదని.. దీంతో తాము నివాసా లుంటున్న ప్రాంతాలు వరద ముప్పును ఎదు ర్కొంటున్నాయని వాపోయారు. అలాగే రహదా రులపై ఆటంకాలు సృష్టిస్తున్నారని.. లింగంపల్లి రైల్వే స్టేషన్ రామయ్యనగర్‌లో డెడ్ అండ్ రోడ్డు ను వేదిక చేసేశారని.. దీంతో ఆ రోడ్డుకు ఇరువై పులా ఉన్న ఇళ్లకు వెళ్లేందుకు దారిలేకుండా పో యిందని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి 54 ఫిర్యా దులు వచ్చాయి. వాటిని హైడ్రా కమిషనర్ రంగ నాథ్ పరిశీలించారు. గూగుల్, శాటిలైట్ చిత్రాల ను చూసి ఆ సమస్యల పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

ఫిర్యాదులు ఇలా....

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అన్నోజీగూడలోని సర్వే నంబరు 87లో 4.20 ఎకరాల చెరువును కాపాడాలని హైడ్రా ప్రజావాణిలో అక్కడి నివాసి తులు ఫిర్యాదు చేశారు. చెరువుకు ఆనుకుని ని ర్మాణాలు జరుగుతున్నాయని.. హద్దులు నిర్ధా రించి కాపాడాలని కోరారు. అలాగే ఇదే ప్రాం తంలోని సర్వే నంబరు 90, 91లో దాదాపు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా కాపాడాలని ప్రజావాణి ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామ శివారులోని సర్వే నంబరు 230, 231 పరిధిలో నక్కవాగు నాలా 1.17 ఎకరాల మేర కబ్జా చేస్తు న్నారు. అలాగే ఆ పక్కనే 4.07 ఎకరాల ప్రభుత్వ భూమిలో లే ఔట్ వేసి ప్లాట్లు అమ్ము కుంటున్నారు. ఈ రెండు అంశాలను క్షేత్రస్థాయి లో పరిశీలించి చర్యలు తీసుకోవాలని.. నక్కవా గు కబ్జా కాకుండా చూడాలని ప్రజావాణిలో కోరారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్ శ్రీ సాయి ఎన్‌క్లేవ్‌లో నాలా మీద గుడి నిర్మిస్తున్నారు. దాని విస్తీర్ణాన్ని పెంచే స్తున్నారు. ఈసీఐఎల్ ప్రాంతం నుంచి వర్షాకాలం లో పెద్దమొత్తంలో వరద ప్రవహిస్తుంది. ఆ నా లా ఆక్రమణకు గురైతే శ్రీ సాయి ఎన్‌క్లేవ్ కాల నీతో పాటు.. పరిసర నివాస ప్రాంతాల ముంపు సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. వెంటనే ఆల య విస్తరణ జరగకుండా.. నాలా కబ్జా అవ్వ కుండా చూడాలని శ్రీ సాయి కృష్ణ వెల్ఫేర్ సొసైట ీవాళ్లు కోరారు. అలాగే ఉప్పల్ జోన్‌లోని ఘటకే సర్ సర్కిల్ పరిధి రాంపల్లి గ్రామం సర్వే నంబ రు 281లో ఉన్న పెద్ద చెరువు బఫర్ జోన్లో నిర్మాణాలు పెద్దయెత్తున జరుగుతున్నాయి. ఆ నిర్మాణాలను అడ్డుకుని చెరువు బఫర్ జోన్‌ను కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో కోరారు. గచ్చిబౌలి ఫ్లైఓవర్ నిర్మాణం జరుగు తున్న ప్రాంతంలోని సాయిబాబా కాలనీలో హైటెన్షన్ విద్యుత్ వైర్ల కింద షెడ్డులు వేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. అలాగే అక్కడ వరద కాలువను కూడా కబ్జా చేసేశారు. హైటెన్షన్ వైర్ల కింద ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని.. రహదారిలో ఉంచేయాలనే నిబంధనలున్నా.. తమ కాలనీకి రోడ్డు లేకుండా చేశారని.. వెంటనే ఆక్రమణలు తొలగించాలని సాయిబాబా కాలనీ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. హిమాయత్ సాగర్ పరిధిలోని పంట పొలాల్లో 10 వరకూ రెడీ మిక్స్ కాంక్రీట్ యూనిట్లను పెట్టి అక్కడి వాతావరణాన్ని కాలుష్యం చేస్తు న్నారని.. వాటికి ఎలాంటి అనుమతులు లేవని.. వాటిని తొలగించి కాలుష్యం బెడద లేకుండా చూ డాలని పలువురు కోరారు. అలాగే మల్లంపేట, శంబీపూర్ విలేజ్‌లో విశ్వవాణి చెరువును కాపాడా లని ప్రజావాణిలో కోరారు. కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం విలేజ్ సర్వే నంబరు 127లో ఉన్న చెరువులో పూడికను తొలగించి ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లు సరి చేయాలని అక్కడి నివా సితులు హైడ్రా ప్రజావాణిలో కోరారు.

ఎల్లారెడ్డిగూడలో భారీ చోరీ

- 462 గ్రాముల బంగారు ఆభరణాలు మాయం

జూబ్లీహిల్స్, నవంబరు 16, ప్రభాతవార్త:

ఎల్లారెడ్డిగూడలోని ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నివాసంలో భారీ చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దుండగులు సుమారు 462 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు వెండి వస్తువులు, నగదును అపహరించారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం... జయప్రకాశ్‌నగర్‌లోని ఎంజీ క్లాసిక్ అపా ర్ట్‌మెంట్‌లో నివసించే పేచెట్టి ఆనంద్‌కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజినీ ర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 13న ఆయన కుటుంబ సభ్యు లు ఇంట్లో లేని సమయంలో ఈ చోరీ జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంట్లో భద్రపరిచిన పొడవాటి హారం, చిన్న హారం, కడియం, పిల్లల బంగారు గొలుసులు, లాకెట్లు, మం గళసూత్రం, నల్లపూసల గొలుసు, చెవిపోగులు, మాటీలు, పాపిడిబిళ్ల, ఐదు ఉంగరాలు, బంగారు గాజులు తదితర ఆభర ణాలు మాయమయ్యాయి. వీటి మొత్తం బరువు సుమారు 462 గ్రాములుగా పేర్కొన్నారు. వీటితో పాటు కొన్ని వెండి వ స్తువులు, నగదు కూడా అపహరణకు గురయ్యాయి. కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో వాచ్‌మన్, పనిమనిషికి ఫ్లాట్‌లోకి వెళ్లే అవకాశం ఉండటంతో వారిపై అనుమానం వ్య క్తం చేస్తూ ఆనంద్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చోరీకి గురైన సొత్తు విలువను ఫిర్యాదులో రూ.9.20 లక్షలు ఉంటుందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చే స్తున్నారు.సమీపంలో ఉన్న సీసీటీవీఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

గచ్చిబౌలిలో స్కై కేఫ్ హుక్కా సెంటర్‌పై దాడి

భారీగా హుక్కా సామాగ్రి స్వాధీనం



పోలీసులు హుక్కా సెంటర్‌లో స్వాధీనం చేసుకున్న సామాగ్రి

గచ్చిబౌలి, నవంబరు 16 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తూ అక్రమంగా హుక్కా సెంటర్ నిర్వహిస్తున్న గచ్చిబౌలిలోని స్కై కేఫ్ హుక్కా సెంటర్ మీద మెరుపు దాడి చేసిన పోలీసులు భారీగా హుక్కా సామాగ్రితో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో పోటుచేసుకున్న ఈ సంఘట నకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలి వినాయక నగర్‌లోని స్కై కేఫ్‌ను నిర్వాహకులు మహ్మద్ మొహసినుద్దీన్, పాషా, సిరాజ్, నదీమ్, శ్రీనివాస్‌రె డ్డి, మధుకర్‌రెడ్డిలు నిర్వహిస్తున్నారు. కాగా కేఫ్ ముసుగులో వీరు హ/క్కా సెంటర్‌ను గతకొంత కాలంగా కొనసాగిస్తున్నారు. ఈ విషయమై విశ్వసనీయ సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సోమవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతం లో స్కై కేఫ్ మీద దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కేఫ్‌లో పనిచేస్తున్న అర్పిత్ కుమార్, బుక్యా శివ, రోహిత్ మండల్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతరం కేఫ్‌లో హుక్కా సెంటర్ నిర్వహిస్తున్న సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. 12 హుక్కా పాట్స్, 20 పైపులు, 2 బొగ్గు పెట్టెలు, 4 ఫ్లేవర్ బాక్సులు, 16 కుర్చీలు,ఎలక్ట్రానిక్ సామా గ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు హుక్కా సెంటర్ నిర్వాహకులు 6గురి మీద కేసు నమోదు చేసిన గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



ప్రజావాణిలో ఫిర్యాదుదారులతో మాట్లాడుతన్న కలెక్టర్ ప్రియాంక ఆల

హైదరాబాద్,నవంబర్ 16, ప్రభాతవార్త :

బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పిల్లలకు అందించాలనే లక్ష్యంతో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో బాలల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 21 మంది పిల్లల నుంచి వారి సమస్యలు, అవసరాలు, అభ్యర్థనలకు సంబంధించిన దరఖా స్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా పిల్లలు తమకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, క్షుణ్ణంగా పరిశీలించి అర్హతను బట్టి త్వరితగ తిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. బాలలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియ జేసేందుకు అవకాశం కల్పించడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాం గం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిరోధం, బాలలపై హింస, వేధింపుల నివారణ, ప్రతి బాల బాలికకు విద్య, రక్షణ కల్పించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావే శంలో విద్యా సౌకర్యాలు, పాఠశాలలో మాలిక వసతులు, త్రాగునీరు, పారిశుద్ధం, ఆధార్ గుర్తింపు కార్డులు, ఆట వస్తువులు, వైద్య సహాయం, ఆశ్రమం, దివ్యాంగుల పెన్షన్, ఆర్థిక సహాయం, అనాథ పిల్లల ఆస్తి హక్కులు తదితరాంశాలపైవినతులు అందచేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, మానసిక స్థితి, భవిష్యత్తుపై కలిగే దుష్ప్రభావాలపై చర్చించారు. బాల్య వివాహాల నిరోధానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. బాల్య వివాహాలు జరిగే అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టా లని సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వాటిని అడ్డుకోవా లని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, డిఆర్‌వో డాక్టర్ నారాయణ, పిడి హౌసింగ్ కళ్యాణ్ చక్రవర్తి, సిపిఓ డాక్టర్ సురేందర్, సంక్షేమ అధికారులు జి ఆశన్న, ఇలియాస్ అహ్మద్, సదానందం, ప్రవీణ్ కుమార్, రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శ్రీనివాస్, డిసిపిఓ శ్రీనివాస్, బాలస్వామి , ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

-అధికారులకు సిఎంసి కమిషనర్ సృజన ఆదేశం

హైదరాబాద్,నవంబర్ 16,ప్రభాతవార్త:



ఫిర్యాదులను స్వీకరిస్తున్న సిఎంసి కమిషనర్ సృజన


ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించే నిర్దేశించిన గడు వులోగా పరిష్కారం చూపాలని సిఎంసి కమిషనర్ సృజన అధికా రులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం సిఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత శాఖల అధిపతులు ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీ లించి, అవసరమైన చర్యలు చేపట్టి, నిర్దేశించిన గడువులోగా సమస్యలను పరిష్కరిం చాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, సమర్థవంతమైన ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థను అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్ర మంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 32 ఫిర్యాదులు అందగా అందులో .టౌన్ ప్లానింగ్: 26 ఇంజినీరింగ్: 3 శానిటేషన్: 2 ఎలక్ట్రికల్: 1 వచ్చాయి. కాగా ఫిర్యాదు దారులకు ప్రత్యేకమైన గ్రీవెన్స్ ఐడీ ట్రాకింగ్ లింక్‌తో నమోదు చేస్తున్నారు తద్వారా ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదుల స్థితిగతులను, పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కల్పించారు.

శుద్ధి జలాల వినియోగంపై అపోహలు వద్దు

-పూర్తి సామర్థ్యంతో ఎస్టిపిల వద్ద శుద్ధి చేసిన నీటి సరఫరా

-నిర్మాణ రంగానికి పైప్‌లైన్ల ద్వారా సరఫరా

:జలమండలి ఎండి అశోక్‌రెడ్డి



నాగోల్, పటేల్ చెరువు ఎస్టీపీలు, గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను పరిశీలిస్తున్న జలమండలి ఎండి అశోక్‌రెడ్డి

హైదరాబాద్,నవంబరు 16, ప్రభాతవార్త

మహానగరంలో శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని మరింత విస్తరించి, గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సరఫ రాను పెంచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళి కలు రూపొందించాలని జలమండలి ఎండి అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నాగోల్ మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ)ని సం దర్శించిన ఎండీ, అక్కడి గ్రీన్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తాగునీరు, చేతులు కడుక్కోవడం, ఇతర వ్యక్తిగత శుభ్రత అవసరాల కోసం వేర్వేరు గా ప్రత్యేక నీటి క్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పటేల్ చెరువు ఎస్టీపీని సందర్శించిన ఎండీ అశోక్ రెడ్డి, అక్కడి గ్రీన్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వ హణను పరిశీలించారు. స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి గ్రీన్ వాటర్ ట్యాం కర్లను జెండా ఊపి ప్రారంభించారు.

నిర్మాణ రంగానికి ప్రత్యేక పైప్‌లైన్ వ్యవస్థ...

నగరంలో కనీసం రెండేళ్లపాటు నీటి అవసరాలు ఉండే భారీ నిర్మాణ ప్రాజెక్టులను గు ర్తించాలని ఎండీ అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి సుమారు 300 నుంచి 400 మీటర్ల మేర ప్రత్యేక పైప్ లైన్లు ఏర్పాటు చేసే సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పైప్‌లైన్ నిర్మాణానికి అయ్యే వ్యయం, సరఫరా సామర్థం, నిర్వహణ అవసరా లతో పాటు భవిష్యత్తులో ఇతర నిర్మాణ ప్రాజెక్టు లకు కూడా అదే పైప్‌లైన్‌ను వినియోగించుకునే అవకాశాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో కాంక్రీట్ క్యూరిం గ్, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్, చెట్ల పెంపకం తదితర అవసరాలకు శుద్ధి చేసిన నీటి వినియో గాన్ని విస్తరించాలని ఎండీ సూచించారు.

గ్రీన్ ట్యాంకర్ ఫిల్లింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సదుపాయాలు...

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల నిర్వహణను మరింత పా రదర్శకంగా, సమర్థంగా చేపట్టేందుకు ఫిల్లింగ్ కేంద్రాల్లో కంప్యూటర్, డెస్క్, స్కానర్ తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్యాం కర్ ఫిల్లింగ్ కేంద్రానికి చేరుకోగానే స్కానింగ్ ద్వా రా వాహన వివరాలను నమోదు చేసి, అనంతరం నీటిని నింపుకుని వెళ్లే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ట్యాంకర్ల రాకపోకలు, నీటి సరఫరా వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి పర్యవేక్షించాలన్నారు.

శుద్ధి జలాల వినియోగంపై అపోహలు తొలగించాలి...

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శుద్ధి చేసిన మురుగునీరు తాగడానికి కాకుండా నిర్మాణాలు, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్, పారిశ్రామిక అవసరా లు తదితర తాగేతర వినియోగాలకు అనువుగా ఉంటుందని ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ప్రపం చంలోని అనేక దేశాల్లో శుద్ధి చేసిన నీటిని వివిధ అవసరాలకు విజయవంతంగా పునర్వినియోగిస్తు న్నారని, ప్రజలు, నిర్మాణ సంస్థలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, నిర్దేశిత నాణ్యత ప్రమా ణాలకు అనుగుణంగా ఉన్న నీటిని నిరభ్యంత రంగా వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ విషయంపై ప్రజలకు, నిర్మాణ సంస్థలకు విస్తృత అవగాహన కల్పించి, శుద్ధి జలాల పునర్వినియో గాన్ని ప్రోత్సహించాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జలమండలి సైబరా బాద్ ఈడి పంకజ, జలమండలి డైరెక్టర్ (ఆపరే షన్స్) నారాయణ, సీజీఎంలు నాగేందర్, సుజా త,జీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చెత్త పేరుకుపోయే ప్రాంతాలపై కమిషనర్ క్షేత్రస్థాయి తనిఖీ



అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త : నాచారం నగరంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు చెత్త పేరుకుపోయే ప్రాంతాలను పూర్తిస్థాయిలో తొలగించేందుకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సోమవారం నాచారం సర్కిల్‌లో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్, రాంకీ సంస్థ ప్రతినిధులతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు.ఎఫ్‌సీఏ గోడౌన్ రోడ్డు, గోకుల్‌నగర్ మసీదు, శక్తి సాయినగర్, పార్కు సమీపంలోని ఎస్సీ కమ్యూ నిటీ పాయింట్, శ్రీకర్ పాఠశాల పరిసరాలు, మల్లాపూర్ శివ హోటల్ మార్కె ట్, బండ వైష్ణవ ఆలయం సమీపంలోని చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలిం చారు. పలు చోట్ల చెత్త పేరుకుపోవడం, బిన్లు నిండిపోవడం, సేకరణలో జాప్యాన్ని గుర్తించి సిబ్బందికి సూచనలు చేశారు.ఎఫ్‌సీఏ గోడౌన్ రోడ్డులో డివైడర్ వెంట పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, బహిరంగంగా చెత్త వేస్తున్న వారిని గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. శక్తి సాయినగర్‌లో మార్కెట్ శుభ్రత, సాధారణ పారిశుధ్య పనుల మధ్య సమన్వయం ఉండాలన్నారు. పార్కు సమీపంలోని ఎస్సీ కమ్యూనిటీ పాయింట్ వద్ద దుర్వాసనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీకర్ పాఠశాల సమీపంలోని 2బీహెచ్‌కే నివాసితులతో సమావేశం నిర్వహించి చెత్త నిర్వహ ణపై అవగాహన కల్పించాలని సూచించారు.మల్లాపూర్ శివ హోటల్ మార్కె ట్ నుంచి వార్డు కార్యాలయం మీదుగా ప్రభుత్వ పాఠశాల వరకు రహదారిపై చెత్త లేకుండా చూడాలని, బండ వైష్ణవ ఆలయం వద్ద ప్రతిరోజూ నిర్ణీత సమ యంలో చెత్తను తొలగించాలని ఆదేశించారు. చెత్త సేకరణ వాహనాలు ప్రతి ప్రాంతానికి సకాలంలో చేరుకోవాలని, బిన్లు నిండకుండా ఎప్పటికప్పుడు ఖాళీ చేయాలని స్పష్టం చేశారు. పరిశుభ్రమైన నగరానికి అధికారులు, రాంకీ సంస్థ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజావాణికి 22 దరఖాస్తులు....మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధా న కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజ ల నుంచి 22 దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో టౌన్‌ప్లానింగ్‌కు 13, ఇంజి నీరింగ్‌కు 6, పారిశుద్ధం, హౌసింగ్, ఎలక్ట్రికల్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున అందాయి. సంబంధిత శాఖల వారీగా దరఖాస్తులను నమోదు చేసి పరిశీలన కు పంపించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్, వేణుగో పాల్

విద్యార్థులు సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలి: హిమాన్స్‌పతక్



బోయిన్‌పల్లి సెయింట్ పీటర్స్ వార్షికోత్సవేడుకల్లో ఇక్రిషాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్స్‌పతక్

కంటోన్మెంట్,నవంబర్ 16 ప్రభాతవార్త: విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది వ్యక్తిగత అభివృద్ధికే పరిమితం కాకుండా సమాజ అబివృద్ధి కోసం పాటుపడాలని ఇక్రిషాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్స్‌పతక్ పిలుపునిచ్చారు. బోయిన్‌పల్లిలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్ రెండు రోజుల పాటు నిర్వహించిన థీమ్స్ వార్షికోత్సవ ముగింపు వేడుకలకు అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలోని విద్యార్థులు చదువుతో పాటు క్రీడా,సాంస్కృరంగాలలో ప్రతిభకనబర్చి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు.సెయింట్ పీటర్స్‌విద్యా సంస్థల చైర్మన్ టీ.బాలరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెట్ టీ.ఏ.రెడ్డి,డైరెక్టర్ టీ.అరుణారెడ్డి, ప్రిన్సిపాల్ కె.సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను,ప్రశంసపత్రాలను అందజేశారు.

సాహిత్య చర్చలకు వేదికగా ఛాయా సాహిత్యోత్సవం



సోనీయాగాంధీ జీవిత పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కోట నీలిమ, సతీష్

జూబ్లీహిల్స్, నవంబరు 16, ప్రభాతవార్త: భిన్న భాషలు, సంస్కృతులు, సాహిత్య సంప్రదాయాల మధ్య వారధి గా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఛాయా సాహిత్యోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. తెలుగు సాహిత్యానికి జాతీయ, అంతర్జాతీయ సాహిత్యం తో అనుసంధానం కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఉత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాలకు చెందిన సుమారు 2 వేల మంది రచయితలు, కవులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు. తొలిరో జు బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ పాన్ ఇండియా సినిమా కాన్సెప్ట్ పెద్ద స్కామ్ అని, భారీ బడ్జెట్ సినిమాలు చిన్న చిత్రాల మనుగడకు ముప్పుగా మారుతున్నాయని అభిప్రాయపడ్డారు. సాహిత్యం మనిషిని సజీవంగా నిలుపుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. రెండో రోజు సోనియా గాంధీ పుస్తకం నేపథ్యంలో రాజ కీయాలు, సామాజిక అనుబంధాలు, పితృస్వామ్యంపై స్త్రీవాద ప్రతిఘ టన, సాహిత్యం –సినిమా సంబంధాలు తదితర అంశాలపై చర్చలు జరిగాయి. సినీ నటుడు తిరువీర్, నటి రోహిణి, టీవీసీసీ ఉపాధ్యక్షు రాలు కోట నీలిమ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల్లో పలు పుస్తకాలను ఆవిష్కరించగా, పుస్తక ప్రదర్శన, ఫ్లీ బజార్ ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచాయి. నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన వివేక్ లంకమలను సత్కరించారు. వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి, ఉత్సవ డైరెక్టర్ కె. శ్రీనివాస్, నిర్వాహకులు పాల్గొన్నారు.

భక్తి విశ్వాసంతోనే భగవత్ సాక్షాత్కారం : సద్గురు ఉమర్ అలీషా



భగవత్ సందేశాన్ని ఉద్బోధిస్తున్న సద్గురు ఉమర్ ఆలీషా

నాంపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త : నిష్కల్మషమైన భక్తి, అచంచల మైన విశ్వాసం ఉన్నచోటే భగవంతుడు కొలువై సాక్షాత్కరిస్తాడని సద్గు రు ఉమర్ ఆలీషా ఉద్బోధించారు. భక్తి విశ్వాసాలే మనిషికి నిజమైన తరగని సంపదన్నారు. విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మికపీఠంలో నిర్వహించిన సందేశాత్మక కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ పాలను, నీళ్లను వేరుచేసే హంసలాంటి మనిషి భ్రాంతివీడి ఈశ్వరతత్వం వైపు పయనించాలని సూచించారు. ప్రతీఒక్కరూ తమలోని ఆధ్యాత్మికశక్తికి పదునుపెట్టి అహం బ్రహ్మాస్మి అనే స్థితిని చేరుకోవాలని పేర్కొన్నారు. మతం భగవంతుని చేరుకునే మార్గమని, మార్గాలు వేర్వేరైనా గమ్యం ఒక్కటేనని, శిఖరాన్ని చేరుకున్నాక అన్నిమార్గాలు ఒక్కటిగానే కనిపిస్తాయని హితవుపలికారు. ప్రాపంచిక జ్ఞానం, ధన సంపదలతో భగవతుడిని దర్శించలేమని స్పష్టం చేశారు. వేష భాషలు, కులమతాలు వేరైనా మనిషి ఒక్కడేనన్నారు. మనిషి ఒక నడిచే దేవాలయం, మానవత్వాన్ని మించిన మతం మరొకటి లేదని, మానవత్వమే ఈశ్వరతత్వమని సద్గురు హితబోధ కావించారు. భగవద్గీతలో నిక్షిప్తమైన ఆధ్యాత్మిక రహస్యాలను అధ్యయనంచేసి అందరూ తమలోని దైవత్వాన్ని గుర్తించాలని పిలుపునిచ్చారు.

నేడే 'గోప' ఉప్పల్ శాఖ నూతన కార్యవర్గం

-గోప ఉప్పల్ శాఖ ఉపాధ్యక్షుడు గంధమల్ల నరేందర్‌గౌడ్

హైదరాబాద్,నవంబరు 16, ప్రభాతవార్త

గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోప) ఉప్పల్ శాఖ నూతన కార్యవర్గ ఏర్పాటు సమావేశం జరగనుంది. ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి, చెంగిచెర్ల, ఫిర్జాదిగూడ, ఘట్కేసర్ తదితర పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ సోదరులందరిని ఆహ్వానించారు. గౌడ కులస్తుల ఐక్యత, అభివృద్ధి, సంఘటిత శక్తిని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోప) ఉప్పల్ శాఖ సమావేశం జరగనుంది. ఈనెల 17వ తేదీ, మంగళవారం సాయంత్రం 5 గంటలకు, బోడుప్పల్‌లోని కేశవ్‌నగర్‌లో ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి గోపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.యాదగిరిగౌడ్, ప్రస్తుత ఉప్పల్ శాఖ అధ్యక్షుడు కె.రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొంటారని గోప ఉప్పల్ శాఖ ఉపాధ్యక్షుడు గంధమల్ల నరేందర్‌గౌడ్ తెలిపారు.ఈ సమవేశంలో ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి, చెంగిచెర్ల,ఫిర్జాదిగూడ, ఘట్కేసర్ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కుల బంధువులు, ఉద్యోగులు, అధికారులు, వృత్తి నిపుణులు, యువత తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని ఉప్పల్ శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశాన్ని విజయవంతం చేయాలని నరేందర్‌గౌడ్ కోరారు.

పాత శివాలయంలో అయ్యప్ప స్వాములకు భిక్ష



పాత శివాలయంలో భిక్షా కార్యక్రమం ప్రారంభించిన సందీప్ రావు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 16, ప్రభాతవార్త

కూకట్‌పల్లి పాత శివా లయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్యే లక్ష్మి భాయ్ దంపతుల పుత్రుడు మాధవరం సందీప్ రావు అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్ర మం ఏర్పాటుచేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాధవరం సందీప్ రావు, ఎన్. తులసి రావు ఎం రవీందర్ రెడ్డి స్వామి, రమేష్ స్వామి, మర్యాద అ శోక్, అయ్యప్ప సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

2027 జపాన్‌లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్‌కు ఏఎస్సైశ్యామల

బేగంపేట నవంబరు 16,ప్రభాతవార్త

2027లో జపాన్ లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్‌లో పాల్గొనేందుకు బేగంపేట ట్రాఫిక్ ఏఎస్సై శ్యామలకు డీజీపీ సీ.వీ.ఆనంద్,మల్కాజ్ గిరి సీపీ బి. సుమతిల నుంచి ప్రోత్సాహం లభించినట్లు శ్యామల తెలియజేసింది.వి. శ్యామల ఏఎస్సైగా ఒక వైపు విధులు నిర్వర్తిస్తూనే మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఇంకో వైపు వివిధ క్రీడల్లో పాల్గొని తన సత్తా చాటుతుంది.జాతీయ స్థాయి క్రీడల్లో సైతం పతకాలు సాధించింది.ఆమె వివిధ రకాల పోటీల్లో పాల్గొని ఇప్పటి వరకు సుమారు 63 (బంగారు, వెండి,రజత) పతకాలను,వివిధ సర్టిఫికెట్లను సాధించింది.7జాతీయ స్థాయి అవార్డులు,రెండు డాక్టరేట్లు సైతం సాధించింది.2027సంవత్సరంలో జపాన్ లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్‌లో పాల్గొనేందుకు తనకు ఆర్థిక పరిస్థితులు అడ్డుగా మారడంతో గతంలో డీజీపీ ఆనంద్‌ను కల్సి తన పరిస్థితిని వివరించడంతో స్పందించిన డీజీపీ వాల్టర్ 0.2వెపన్‌ను అందించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానంటూ ఆయన హామీ ఇచ్చి ప్రోత్సహించారని, ఇటీవల మల్కాజ్ గిరి సీపీ బదుగుల సుమతి ని కల్సి తనకు వచ్చిన మెడల్స్‌తో పాటు నంది అవార్డును సైతం చూపించి సీపీ చేతుల మీదుగా నందీ అవార్డును



మల్కాజ్ గిరి సీపీ సుమతి చేతుల మీదుగా నంది అవార్డును అందుకుంటున్న ఏఎస్సై శ్యామల.

అందుకున్నానని,ఇది తనకు ఎంతో సంతోషాన్ని, ప్రోత్సాహాన్ని అందించినట్లైందని శ్యామల తెలియజేసారు.ఈ సందర్భంగా సీపీ సుమతి తనను సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు జపాన్‌లో జరగనున్న మాస్టర్ గేమ్స్ వెపన్ షూటింగ్ లో పాల్గొనేందుకు తన వంతు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చి ప్రోత్సహించినట్లు శ్యామల తెలియజేసారు.తనకు అన్ని విధాలుగా డీజీపీ,సీపీలు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు.భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో పాల్గొని మరిన్ని పతకాలు సాధిస్తానని,శ్యామల ఆశాభావం వ్యక్తం చేసారు.తనకు డీజీపీ,సీపీలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు.

గిరిజనుల మధ్య విద్వేషాలు సృష్టించే రాజకీయాలకు స్వస్తి చెప్పాలి : మోతిలాల్ నాయక్

హైదరాబాద్, నవంబర్ 16,ప్రభాతవార్త:

రాష్ట్రంలో గిరిజనుల మధ్యవిద్వేషాలు సృష్టించే రాజకీయాలకు స్వస్తిచెప్పాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్ అన్నారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆదివాసీ నాయకుడు మైపత్ అరుణ్ కుమార్ లంబాడీలను తొలగించాలనే అంశంతో లక్ష మందితో డిసెంబర్ 9న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారని అదేవిధంగా బంజారా జాతికి చెందిన సంజీవ్ నాయక్ లంబాడీలను ఎలా తొలగిస్తారని ప్రశ్నిస్తూ, ఐదు లక్షల మందితో హైదరాబాద్‌లో సభ నిర్వహిస్తామని ప్రకటించారని ఆదివాసికి సంబంధించిన చెంచు రామకృష్ణ చలో మానుకోట డిసెంబర్ 9 న ప్రకటించడంతో గిరిజన సమాజంలో ఆందోళనకు కారణమవుతున్నాయన్నారు.గిరిజనుల మధ్య ఐక్యతను కాపాడాల్సిన నాయకులు, రాజకీయ స్వలాభం కోసం ప్రజలను ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని నిలబెట్టడం ఎంతవరకు సమంజసం



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మోతిలాల్‌నాయక్, అరుణ్‌నాయక్ తదితరులు

అని ప్రశ్నించారు. బంజారా జాతి ఆత్మగౌరవాన్ని ఎవరూ తక్కువ చేసి మాట్లాడటానికి మేము అంగీకరించమని అదేవిధంగా ఆదివాసీ గిరిజనుల హక్కులను కూడా తాము గౌరవిస్తామన్నారు. తమ పోరాటం ఏ గిరిజన తెగకు వ్యతిరేకంగా కాదని గిరిజనుల మధ్య విద్వేషాలు సృష్టించే రాజకీయాలకు వ్యతిరేకంగా జరుగుతుందన్నారు. బంజారా దైవం సేవాలాల్ మహారాజ్‌ను కించపరిచేవిధంగా మాట్లాడిన మైపత్ అరుణ్ కుమార్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేకుంటే ఆ సభను అడ్డుకుంటాం అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎక్రుబాయి, రాజేష్‌నాయక్, వినోద్‌నాయక్, రవినాయక్, రాందాస్ నాయక్, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణానికి విరాళం



వడ్డేపల్లికి విరాళం అందజేస్తున్న రావు కార్తీక్ రావు

కెపిహెచ్‌బి కాలనీ నవంబర్ 16, ప్రభాతవార్త

కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి అమ్మ వారి ఆలయ నిర్మాణం సందర్భంగా కూకట్‌పల్లికి చెందిన రావు కార్తీక్ రావు స్వామి, అరుణ్ గురు స్వామి సమక్షంలో ఆలయ నిర్మాణానికి సహాయార్థంగా ఒక లక్ష పదకొండు వేల నూట పదకొండు రూపాయలు విరాళంగా ఆలయ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి అందజేశారు.భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే ఆలయాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ఎంతో అభినందనీయమని పవిత్రమైన ఈ ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చి ఉదారంగా విరాళం అందించిన రావు కార్తీక్ రావు స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ దైవకార్యంలో భాగస్వాములవుతూ సమాజానికి ఆధ్యాత్మిక సేవ చేయడం గొప్ప విషయమని భక్తులందరి సహకారంతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు.

భక్తులందరిపై భోళాశంకరుడి ఆశీస్సులు ఉండాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



రాజరాజేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కొంపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కొంపల్లి సర్కిల్ పరిధిలోని జయభేరి పార్క్‌లో ఉన్న శ్రీ అన్నపూర్ణ రాజరాజేశ్వర స్వామి దేవాలయం పంచమ వార్షికోత్సవ మహోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ ఎల్బీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని, ఈ మాసంలో రాజరాజేశ్వర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని పూజలు నిర్వహించడం ఎంతో విశిష్టమైనదన్నారు. భోళాశంకరుడైన రాజరాజేశ్వర స్వామి దివ్య అనుగ్రహాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఆలయ పంచమ వార్షికోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధుసూదన్‌రావు, గోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దుర్గారావు, సాయిబాబా, రాజా వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బిరాదర్, నరేష్‌కుమార్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సాయిబాబా రాజు, మాజీ వైస్‌చైర్మన్ రవీందర్‌రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు పందిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మండల పూజ మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్‌యాదవ్



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వల్లాల నవీన్‌యాదవ్, వర్ష యాదవ్

జూబ్లీహిల్స్, నవంబరు 16, ప్రభాతవార్త:

శ్రీనగర్‌కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలోని అయ్యప్ప స్వామి దేవాలయ మండల పూజ మహోత్సవాలను సోమవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తన సతీమణి వర్ష యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. డిసెంబరు 27 వరకు ఈ మండల పూజలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 41 రోజులపాటు సువర్ణభూమి దేవలవర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని సైతం ఆయన ప్రారంభించారు. దాదాపు పాతికేళ్లుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సువర్ణభూమి దేవలవర్స్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములకు ఎమ్మెల్యే దగ్గరుండి వంటలు వడ్డించారు. ఆలయ ఈఓ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ మండల పూజమహోత్సవంలో భాగంగా ప్రతి రోజు మహాగణపతి హోమం, పచామృతంతో అభిషేకం, అర్చన, మహాహారతి, స్వాములకు బిక్ష, పడిపూజ, భజన, హరివారాసనం, అల్పాహార వితరణ ఉంటాయన్నారు. డిసెంబరు 6న 108 కలశాలతో అష్టోత్తర కలశాలతో అభిషేకం, 13న గజారోహణ మహోత్సవం, 27న మహాపూర్ణాహుతి, లక్షపుష్పార్చన ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ సిపిరి అర్జున్ యాదవ్, అయ్యప్పస్వామి దేవాలయ ప్రధానార్చకులు శ్రీనివాస్ గురుస్వామి, హర్జిత్‌కౌర్, నర్సింగ్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 16 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో చేయూత కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియను శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ సోమవారం ప్రారంభించారు. సీతాఫలమండీ లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కొత్త పించనుదారులకు మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పద్మా రావు గౌడ్ మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు కాలంలో తొలుత సికింద్రాబాద్ నియోజకవర్గంలో చాలీచాలని పింఛన్ల డబ్బులకు కార్యాలయాల చుట్టు తిరుగుతూ దళారీలను ప్రజలు ఆశ్రయిస్తున్నట్లు గుర్తించి తాను ఎం ఎల్ ఏ గా ఎన్నికైన వెంటనే సీతాఫలమండీ లో ఎం ఎల్ ఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, నిత్యం ప్రజలకు అందుబాటులో కార్యాలయం నిలిచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దాంతో తొలుత 2017 నాటికి సికింద్రాబాద్ పరిధిలో అన్ని రీతులకు చెందిన ఆసరా పించను దారుల సంఖ్య 15,444 కు చేరుకోగా వారిలో సుమారు 7 వేల మంది వితంతువులు, 2 వేల మంది వికలాంగులు ఉన్నారని తెలిపారు. క్రమంగా



అర్హుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు జరిపి ప్రభుత్వ అధికారుల కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు చెప్పుల రిగేలా తిరగాల్సిన అగత్యాన్ని నివారించామని తెలిపారు. పించనర్ల సంఖ్య సుమారు 23 వేలకు తాజాగా చేరిందని తెలిపారు. అర్హులైన అందరికి పించన్లు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెంచిన మొత్తాల్లో పించను డబ్బులు ప్రతి నేలా ఒకటో తేదిన అందించాలని పద్మారావు గౌడ్ మారేడుపల్లి తాసీల్దార్ అసమదుల్లా ఖాన్ , ముషీరాబాద్ తాసీల్దార్ అప్పికట్ల చందన రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,నవంబర్ 16 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం బాలంరాయి లీప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి పేదవారి సంక్షేమానికి పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం కాదని, ప్రతి లబ్ధిదారునికి ఆత్మగౌరవం, ఆర్థిక భరోసా అన్నారు.హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పెన్షన్ల పంపిణీలో అర్హులైన లబ్ధిదారులకు త్వరలో వారి వారి ఖాతాల్లో పెన్షన్లు జమ అవుతాయన్నారు. ప్రస్తుతం వితంతు,ఒంటరి మహిళ, వికలాంగులకు చేయూత పత్రాలను అందజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దాదాపు 1,500 మందికి చేయూత పెన్షన్



ప్రసంగిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,చిత్రంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల,బానుక నర్మద,ఆర్.డి.సాయిరామ్ తదితరులు

మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. సికింద్రాబాద్ ఆర్.డి.ఓ.సాయిరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద, తహశీల్దార్లు భిక్షపతి (తిరుమలగిరి),పాండు నాయక్ (సికింద్రాబాద్)లతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గౌలిపురా - ఛత్రినాక రోడ్డు విస్తరణ పూర్తి చేయాలి



జెడ్సీ సత్యనారాయణకు వినతి పత్రం అందిస్తున్న శివచంద్రగిరి

చాంద్రాయణగుట్ట, నవంబరు 16, ప్రభాతవార్త :

గత కొన్నేళ్ల క్రిందట నిలిచిపోయిన ఛత్రినాక–గౌలిపురా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి ఆ మార్గంలో నిత్యం తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి అల్లి శివచంద్రగిరి సోమవారం జీహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవటం వల్ల ఒక్కోచోట రోడ్డు ఒక్కో రకంగా ఉండి వాహనాలు సాఫీగా వెళ్ళలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుందని వివరించారు.ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు విస్తరణా సమస్య పరిష్కారానికై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆటోడ్రైవర్‌కు నాలుగు రోజుల జైలు

చాంద్రాయణగుట్ట, నవంబరు 16, ప్రభాతవార్త :

ఒక ఆటోడ్రైవర్‌కు కోర్టు నాలుగు రోజుల జైలు శిక్ష విధించిన సంఘటన ఫలక్‌నుమా పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎం.అప్పల నాయుడు కథనం ప్రకారం...ఫలక్‌నుమాకు చెందిన ఆటోడ్రైవర్ హాజీ ఖాన్ (42)పై పోలీసులు ఈ పెట్టీ కేసు నమోదు చేసి నాంపల్లిలోని 9వ స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరు పరిచారు. విచారించిన జడ్జి పి.నర్సింగ్‌రావు నిందితుడు హాజీ ఖాన్‌కు నాలుగు రోజుల జైలుశిక్ష విధించారు. పోలీసులు అతనిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. కేసును మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హసీనా దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి చేతిలోకి దూసుకుపోయిన ఇనుపరాడ్డు

కుత్బుల్లాపూర్, నవంబరు 16 ప్రభాతవార్త

తనహాస్టల్ గేటు మూసివుండటంతో ఓ యువకుడు పక్కనేగల గేటుమీదినుండి హాస్టల్‌లోకి ప్రవేశించేందుకు యత్నించి ప్రమాదవశాత్తు గేటు ఇనుపరాడ్డుతన చేతిలోనుండి దూసుకుపోయి తీవ్ర ఆందోళన చెందిన సంఘటన జీడిమెట్ల పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి షాపూర్‌నగర్‌లోని బాలాజీ హాస్టల్‌లో నివసించే మణికంఠ(30) స్థానికంగా కాంట్రాక్టు లేబర్ పనులుచేస్తూ జీవిస్తున్నాడు. ఆదివారం అర్థరాత్రితన హాస్టల్‌కు వచ్చి గేటుఎంతకు తెరుచుకోక పోవడంతో పక్కనేవున్న ఫంక్షన్‌హాలుగేటుద్వారా హాస్టల్‌లోకి వెళ్లేందుకు యత్నిస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి ఇనుపరాడ్డు మణికంఠ చేతిలోనుండి దూసుకుపోయింది. దీనితో అతను అరిచిన అరుపులకు చుట్టుపక్కలవారు 108 అంబులెన్స్‌కు ఫోన్‌చేయగా అంబులెన్స్ వచ్చి మణికంఠచేతికి గుచ్చుకున్న రాడ్డును ప్రమాదంలేకుండాకత్తిరించి ఆసుపత్రికి తరలించారు.

తనిఖీల్లో పోలీసులను తప్పించబోయి కారును ఢీకొట్టిన వాహనదారులు

జూబ్లీహిల్స్, నవంబరు 16, ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు కారును ఢీకొట్టడంతో తీవ్రం

తెలంగాణ మహిళా కళాకారులపై నోరు జారితే ఖబడ్దార్



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న గాయకుడు మద్దెల నందీప్ తదితరులు

హైదరాబాద్,నవంబర్ 16,ప్రభాతవార్త: తెలంగాణ మహిళా కళాకారులైన శివజ్యోతి, మధు ప్రియలపై అసభ్య పదజాలంతో దూషించిన రాజ్ భోడా పై కఠిన చర్యలు తీసుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. సోమవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కళాకారుల పై అసభ్య అమా నుష దాడిని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ వికాస సమితి, తెలంగాణ కవులు, కళాకారుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సమితి అధ్యక్షుడు సుద్దయ్య, మద్దెల సందీప్‌ల అధ్వర్యంలో జరిగింది. సమావేశానికి శివజ్యోతి, మధుప్రియలకు తమ మద్దతు ప్రకటిస్తూ సీనియర్ జర్నలిస్టులు విప్లవ శ్రీ, కవితి, విజయానంద, మానుకోట ప్రసాద్, శివారెడ్డి, శంకర్ గౌడ్, రాచకొండ రమేష్, గొల్లల వాణి, సరిత, రాకేష్, శ్యామల హాజరై ప్రసంగించారు. రాజ్ బోడ కాంగ్రేస్ కార్యాకర్తలా వఖాల్తా పుచ్చుకుని మాట్లాడటం సరికాదన్నారు. తెలంగాణ మహిళలను కించపరిచిన ఆయనకు సీమాంధ్ర పెత్తందారుల మద్దతు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. నిజామాబాద్‌కు చెందిన శివజ్యోతి, గోదావరి ఖనికి చెందిన మధు ప్రియలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా తమ ఆటలు, పాటల ద్వార సమాజ సేవలో ముందున్నారని, తెలంగాణ ఉద్యమ ప్రస్తానంలో వారి పాత్రను గుర్తు చేసుకున్నారు. దివంగత విప్లవకారుడు గద్దర్ తో కలిసి వారు చేసిన ఉద్యమ ప్రస్తానాన్ని విడమరిచి సభికులకు వవరించారు. రాజ్ భోడా భేషరతుగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.

వినోదం తాత్కాలికం..సంప్రదాయమే శాశ్వతం : సినీరచయిత రాజా



చిన్నారి కళాకారులతో అతిథులు రాజా, వాసుదేవరావు, నర్సేశ్వరశాస్త్రి, నాగలక్ష్మి, శరణ్య, శ్రావ్య

రవీంద్రభారతి, నవంబరు 16 ప్రభాతవార్త : సినిమాలు, వినోదం తాత్కాలికమని, శాస్త్రీయ నృత్య సంగీత కళలే శాశ్వత ఆనందోత్సాహాలను కలిగిస్తాయని సుప్రసిద్ధ సినీ సంభాషణల రచయిత ఎం.రాజా అన్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రాఘవ నృత్య సంగీత కళానిలయం ఆధ్వర్యంలో ప్రముఖకవి, పండితుడు భువనగిరి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సంస్థ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు రాజా ,సినీనటుడు చిట్టిబాబు,రుద్రవరపు కనకదుర్గ , తూములూరి నాగలక్ష్మిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ శ్రీసీతారామాంజనేయస్వామి దేశస్థానం ఛైర్మ న్ ఎం.వాసుదేవరావు, మేనేజర్ కె.సర్వేశ్వరశాస్త్రి, మద్దాళి శ్రీనివాస్, కరవది నాగపూర్ణచంద్రరావు, శ్రీనివాసకుమార్, సంస్థ నిర్వా హకులు సాయిశరణ్య, సాయిశ్రావ్య తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో శ్రీనివాసకుమార్ ప్రదర్శించిన రావణబ్రహ్మ ఏకపాత్రా భినయం, సంస్థ విద్యార్థులు, పలువురు కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య సంగీత ప్రదర్శనలు ఔత్సాహిక ప్రేక్షకులను ఆకట్టుకుని అబ్బురపరిచాయి.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST, AT: MEDCHAL.
A.C.P. NO : 609 OF 2025

Between :
KAPIL CHITS (HYD) PVT. LTD.
KHYM02R-15, HABSIGUDA-2-CAO
...DISPUTANT

AND
Mr. JAYADEV VANGIPURAM & OTHERS
...OPPONENTS

To,
1. Mr. Jayadev Vangipuram, S/o. Prabhakar, Aged About : 39 Years, Occ: Business Deal Money Securities Pvt Ltd, R/O: Flat No. 101 Struitsopan Apartments, Tv Colony, Vanasthalipuram, Hyderabad, Telangana, India, 500070.
2. Mr. Mallesham Rathikindhi, S/o. Narsimulu, Aged About :37 Years, Occ: Police Constable Emp Id 1416899 Police Dept Govt Of Telangana Ps-Chaitanya Puri, Hyderabad, Telangana, R/O:H.No. 2-88, Near Ramaswamy Function Hall, Vijayapuri Colony, Uppal, Hyderabad, Telangana, India, 500013.
3. Mr. Chaithanya Dev Vangipuram, S/o. Prabhakar, Aged About :42 Years, Occ: Self Business Coaching Institute, R/O:H.No. 101, Near Navatha Transport, Ashok Nagar, Hyderabad. Telangana, India, 500036.
4. Mr. Vasudev Vangipuram, S/o. Prabhakar, Aged About :37 Years, Occ: Self Business Deal Money Securities Pvt Ltd, R/O: H.No. Villa -08, Phase 2 Mithri Villas, Kullancha, Hyderabad, Telangana, India, 500001.
5. Mrs. Radhika Vangipuram, W/o. Chaithanya Dev, Aged About :37 Years, Occ: Self Business Dev Solutions, R/O: F No 101 H.No. 1-10-50 , Navatha Transport, Ashok Nagar Colony, Hyderabad, Telangana, India, 500036.
6. Mr. Sreedhar Reddy P, S/o. Bala Kista Reddy, Aged About :42 Years, Occ: Self Business Raju Tailores, R/O: H.No. 2 104/B, Chennavadi, Rojapur, Mahabubnagar, Telangana, India, 509001.
7. Mrs. Radha Lakshmi Kondaveeti, W/o. Jayadev, Aged About :35 Years, Occ: Ps Wife.R/O: Flot No 101, Srutisopan Appartments, Tv Colony, Vanastalipuram, Rangareddy, Telangana, India, 500070.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 98,132/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 29-12-2026 at 1:00 PM failing which the matter will be decided exparte in accordance with law.

By order of the court.
J.SRINIVAS REDDY
Advocate
Hyderabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR MEDCHAL- MALKAJGIRI DIST, AT: MEDCHAL.
A.C.P. NO : 48 OF 2026

Between :
KAPIL CHITS (HYD) PVT. LTD.
KHYT06R-31, HABSIGUDA-2-CAO-2
...DISPUTANT

AND
Mr. NAVEEN KUMAR VEMULA & OTHERS
...OPPONENTS

To,
1. Mr. Naveen Kumar Vemula, S/O. Srinivasulu, Aged About : 47 Years, Occ: Business, House Renting Income, Monda Market Secunderabad, Hyderabad, Telangana, R/O: H.No. 1-20-385/1/13 Venkata Sai Nagar, West Venkatapuram, Tirumalagiri Hyderabad, Telangana, India, 500015, Mobile:9177775622.
2. Mr. Medari Venkatesh, S/O. Anjaneyulu, Aged About :47 Years, Occ:Tech-I Ticket Counter, Emp Id 24310124950, Electrical Dept, Scr Hyderabad Division Telangana, R/O: H.No. 1-1-9/1/8/1/1, New Mothi Nagar, Mahabubnagar, Telangana, India, 509001, Mobile:9701945617.
3. Mr. Ramcherla Murali Krishna, S/O. Mallaiah, Aged About :53 Years, Occ:Tech - I (Elect), Emp Id 243 if 080202, Electrical Dept, Scr Hyderabad Division Moulali Telangana, R/O: H.No. 4-5-38, Errakunta, Nacharam, Hyderabad, Telangana, India.500076, Mobile: 9000216818.
4. Mr. Vadla Kumara Chary, S/O. Krishna Murthy, Aged About :45 Years, Occ: Fitter, Emp Id 243 if 080196, South Central Railway Dept, Hyderabad Division Moulali Telangana, R/O: H.No. 12-1-508/B/13, Siripuri Colony, Lalapet, Secunderabad, Hyderabad, Telangana, India, 500040, Mobile:7330777818.
5. Mr. Vijay Kumar Mandru, S/O. Nageshwar Rao M, Aged About :46 Years, Occ:Tech - II (Elect), Emp Id 243iz060023, Electrical Dept, Scr Hyderabad Division Moulali Telangana, R/O: H.No. 8-30/5/45/6/1, Rakashekar Colony, Near Bangarumaisamma Tem, Boduppal Medchal, Telangana, India, 501301, Mobile:9032027258.
6. Mr. Mallaiah Chennaboina, S/O. Lachaiah, Aged About :48 Years, Occ: Accounts Officer, Kapil Chits Hyderabad, Habsiguda 2 Hyderabad, Telangana, R/O: F No 303, P No 4-44, Mohan Shradda Complex, Vasantha Vihar, Habsiguda Hyderabad, Telangana, India, 500007, Mobile:9948312017.
